క్లుప్తంగా

అంబేడ్కర్, జార్జిరెడ్డిలను ఆదర్శంగా తీసుకోవాలి

నవీపేట: నేటి యువత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్, పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డిలను ఆదర్శంగా తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ సూచించారు. మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో అంబేడ్కర్ జయంతి, జార్జిరెడ్డి వర్ధంతిలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్క గణేష్ ఇరువురి జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించారు. నేతలు నవీన్‌కుమార్, సృజన్, నిఖిల్, రెహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీల పంపిణీ



మోర్తాడ్: శెట్‌పల్లి(మోర్తాడ్ మండలం), ఏర్గట్లకు చెందిన ఇద్దరికి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి బుధవారం ఎల్‌వోసీలను అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం ఎల్‌వోసీలను అందించారు. శెట్‌పల్లికి చెందిన బబ్బూరి నడ్పి లింభన్న ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోగా కృత్రిమ కాలు కోసం రూ.లక్ష, ఏర్గట్లకు చెందిన కల్లెడ దినేష్ బ్లడ్ క్యాన్సర్‌తో చికిత్స పొందుతుండగా వారికి రూ.1.50లక్షల ఎల్‌వోసీలను అందించారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



మోర్తాడ్: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మోర్తాడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న అన్నారు. బుధవారం ఆయన కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిరోధక అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. అధ్యాపకులు బ్యూలా, అర్చన, రాజయ్య, మర్రిపల్లి భూపతి, దశరథ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మచ్చర్లలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థులు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముగింపు కార్యక్రమంలో గ్రామ వీడీసీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. వీడీసీ సభ్యులు ప్రసాద్, మల్లేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి ఎం సునీత, కళాశాల అధ్యాపకులు లింగన్న, రాజన్న, పాఠశాల హెచ్ఎం పండరి తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్ష కార్యక్రమం



మోర్తాడ్: భీమ్‌గల్ పట్టణంతో పాటు, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌లో పోషణ పక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. భీమ్‌గల్‌లో సూపర్‌వైజర్ శారద, ఆరోగ్య కార్యకర్త మౌనిక, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రమీల, పుష్పలత, రముక, తిమ్మాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, కార్యకర్తలు సంధ్యారాణి, వనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



నందిపేట్(ఆర్మూర్): ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నందిపేట ఎస్సై చిరంజీవి అన్నారు. వెల్మల్ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలను, సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత, సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీ గల్ఫ్ ఏజెంట్ మోసాలు, సమాజంలో జరుగుతున్న నేరాలు, చట్టాలపై అవగాహన కల్పించారు.

‘వరద’కు మరమ్మతులు ఎప్పుడో?

- నీటి ప్రవాహంతో ధ్వంసమైన వరద కాలువ
- ప్రతిపాదనలు పంపుతున్నా పైసా మంజూరు చేయని ప్రభుత్వం



హెడ్ రెగ్యులేటర్ ముందర ధ్వంసమైన వరద కాలువ

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మిగులు జలాలను సద్వినియోగం చేసుకునేందుకు నిర్మించిన వరద కాలువకు మరమ్మతులు ఎప్పుడా అయకట్టు రైతులు ఎదురుచూస్తున్నారు. ముప్కాల్ మండల కేంద్రం శివారులో వరద కాలువ హెడ్ రెగ్యులేటర్‌ను ఆరు గేట్లతో నిర్మించారు. నీటి ప్రవాహం కారణంగా హెడ్ రెగ్యులేటర్ ముందర కాలువ లైనింగ్ సైతం పూర్తిగా ధ్వంసమైంది. దీంతో నీటి ప్రవాహం వల్ల కాలువకు గండి పడే ప్రమాదం కూడ ఏర్పడుతోంది. ప్రాజెక్ట్ అధికారులు ప్రభుత్వానికి అంచనా విలువతో ప్రతిపాదనలు పంపుతూనే ఉన్నారు. కాని చిల్లి గవ్వ కూడ మంజూరు కావడం లేదు. దీంతో మరమ్మతుల మాటను ప్రాజెక్ట్ అధికారులు మర్చిపోయారు. వరద కాలువ నీటి సామర్థ్యం 22 వేల క్యూసెక్కులు. ఎగువ ప్రాంతాల నుంచి భారీ వరదలు వచ్చిన సమయంలో పూర్తి స్థాయి సామర్థ్యంతో నీటిని వదులుతారు. గతేడాది కూడా మరమ్మతుల కోసం రూ.20 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కాని ఇప్పటికీ మంజూరు కాలేదు.

వేంపల్లి వద్ద కట్ట ధ్వంసం..

ముప్కాల్ మండలం వేంపల్లి శివారులో వరద కాలువ కట్ట ధ్వంసమైంది. నాలుగేళ్ల క్రితం భారీ వర్షాలకు కాలువ కట్ట కోతకు గురై పెద్ద గుంత ఏర్పడింది. ఆ కాలువ కట్ట పక్కనే వేంపల్లి గ్రామ చెరువు ఉంది. కట్ట కుంగి పెద్ద గండి ఏర్పడితే చెరువులో నీరు కాలువలోకి ప్రవహిస్తుంది. దీని మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ఏళ్ల తరబడి ప్రతిపాదనలు పంపుతున్నారు. కాని పైసలు మంజూరు కావడం లేదు.

ప్రతిపాదనలు పంపుతున్నాం

వరద కాలువ మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ఏటా ప్రతిపాదనలు పంపుతూనే ఉన్నాం. నిధులు మంజూరు కాగానే టెండర్లు పిలిచి పనులు చేపడుతాం. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– గణేశ్, డిప్యూటీ ఈఈ, వరద కాలువ, ఎస్సారెస్పీ

బార్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణస్వీకారం



హాజరైన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

బోధన్: బోధన్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నికగా బుధవారం పట్టణ కోర్టు ప్రాంగణంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాములు, ఉపాధ్యక్షుడిగా వీఆర్‌దేశాయ్, ప్రధాన కార్యదర్శిగా విద్యాసాగర్, సహాయ కార్యదర్శిగా అప్సర్ పాషా, క్రీడాసాంస్కృతిక కార్యదర్శిగా డాక్టర్ సమ్మయ్య, గ్రంథాలయ కార్యదర్శిగా సయ్యద్ అరిఫోద్దీన్, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక ఐదవ అదనపు జిల్లా జడ్జి రవి కుమార్, సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పూజిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి శివ, న్యాయమూర్తి శేషతల్పసాయి కార్యక్రమానికి హాజరయ్యారని ప్రతినిధులు తెలిపారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదాతను అభినందిస్తున్న ఎస్సై సాయన్న, లయన్స్ క్లబ్ సభ్యులు

రుద్రూర్: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. శిబిరంలో 22 యూనిట్ల రక్తాన్ని సేకరించి బోధన్ ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్‌లో రక్త నిల్వలు లేనందున అత్యవసరంగా శిబిరం ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కేవీ మోహన్ తెలిపారు. కార్యక్రమానికి ఎస్సై సాయన్న ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. మండల విద్యాధికారి కట్ట శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు శ్యామ్ సుందర్ పహడే, గుండూరు ప్రశాంత్ గౌడ్, ఇమ్రాన్, పుట్టి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

కోతలు షురూ.. కొనుగోళ్ల జాడేది?

- ఉమ్మడి బాల్కొండ పరిధిలో ఇప్పటికీ ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- దళారులకే అమ్ముకుంటున్న రైతులు



రెంజర్లలో ఆరబెట్టిన వరి ధాన్యం

బాల్కొండ: యాసంగి సీజన్‌లో వరి కోతలు ప్రారంభమయ్యాయి. కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. దీంతో వరి రైతులు ధాన్యాన్ని దళారులకే విక్రయించుకుంటున్నారు. ఉమ్మడి బాల్కొండ మండలంలో బాల్కొండ, ముప్కాల్ మండలంలో వేంపల్లి, రెంజర్ల, మెండోరా మండలాలలో బుస్సాపూర్, సావెల్ సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు గతంలో నిర్వహించారు. కాని ఈ ఏడాది ఇప్పటి వరకు ఏ సహకార సంఘం ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు. రైతులు వరి కోతలు కోసి ధాన్యాన్ని రోడ్లపై ఆరబెడుతున్నారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్‌క ధాన్యం ఏ–గ్రేడ్‌కు రూ.2,320, బి–గ్రేడ్‌కు రూ.2,300 ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించింది. కాని దళారులకు రూ.2100కే రైతులు విక్రయించుకుంటున్నారు. పాలకులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు వేడుకుంటున్నారు.

సిద్ధంగా ఉన్నాం..

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటానికి సిద్ధంగా ఉన్నాం. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే ప్రారంభిస్తాం. కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఎలాంటి ఇబ్బంది లేదు. – శ్రీధర్, తహసీల్దార్, బాల్కొండ

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

వర్ని: భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. బుధవారం మోస్రా మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. నేతలు లక్ష్మణ్, అంతిరెడ్డి జైపాల్ రెడ్డి, ఇంతియాజ్, సాయిలు, శంకర్, తోటరాజు, హరినారాయణ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విస్మరిస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అంబం(ఆర్)లో బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నిర్వహించారు. నేతలు తోట అరుణ్ కుమార్, నరోజి గంగారాం, నడిపింటి నగేష్, సుదర్శన్ గౌడ్, పట్టెపు రాములు పాల్గొన్నారు.

మోర్తాడ్: భీమ్‌గల్ మండలంలోని మెండోరా, బాబాపూర్, కుప్కల్, జాగిర్యాల్, సుదర్శన్‌నగర్ తండాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి, నాయకులు జేజే నర్సయ్య, కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్, కోరడి రాజు, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆర్మూర్ మండలం పిప్రి కాంప్లెక్స్ హెచ్ఎం విశ్వనాథ్ సూచించారు. ఆర్మూర్ మండలం ఫతేపూర్, సుర్బిర్యాల్ ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను కాంప్లెక్స్ హెచ్ఎం బుధవారం పరిశీలించారు. అలాగే డిజిటల్ విద్య పట్ల విద్యార్థుల ఆసక్తిని గమనించి అభినందించారు. హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సభను విజయవంతం చేయాలి

మోర్తాడ్: వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ భీమ్‌గల్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. 14 బస్సులలో 700ల మంది కార్యకర్తలు తరలివెళ్లాలని సూచించారు.

పాలెం యూపీఎస్ వార్షికోత్సవం



మోర్తాడ్: పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సమ్మిరెడ్డి, హెచ్ఎం ప్రమీలారాణిలు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

నిరుపేదల ఇంట్లో సన్న బియ్యంతో భోజనం



భోజనం చేస్తున్న తెలంగాణ మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగా రెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నిరుపేదలకు సన్న బియ్యం కార్యక్రమంలో తెలంగాణ మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన బోయ రాధిక ఇంట్లో మార గంగారెడ్డిస్థానిక నేతలతో కలిసి భోజనం చేశారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మార చంద్ర మోహన్, ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావు, శృంగారం నర్సయ్య, లావణ్య, ఆరేపల్లి మోహన్, గోపాల్, సృజన్, సాయి, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరల పెంపుతో పేదలపై భారం



ఆర్మూర్ పట్టణంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాస్‌లైన్ నేతలు



ఖాళీ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నేతలు

ఆర్మూర్‌టౌన్: వంటగ్యాస్, చమురు ధరలు పెంచి ప్రధాని నరేంద్ర మోదీ పేదలపై భారం మోపుతున్నారని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ సంయుక్త మండల కార్యదర్శి బి.కిషన్, పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు వి. సత్తవ్వ తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆర్మూర్ పట్టణంలో మోదీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు పద్మ, లక్ష్మీ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పేదలపై భారాలు.. పెద్దలకు రాయితీలు

ఆర్మూర్‌టౌన్: కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపుతూ పెద్దలకు రాయితీలు ఇస్తోందని సీపీఎం డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ విమర్శించారు. ఆర్మూర్ అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో గ్యాస్ ధరల పెంపునకు వ్యతిరేకంగా ఖాళీ సిలిండర్‌తో నిరసన చేపట్టారు. నాయకులు టి.భూమన్న, శర్మ, కలీం, ఓంకార్ తదితరులున్నారు.



బోధన్ పట్టణ కేంద్రంలో ..

పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గించాలి

బోధన్: వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం పట్ల పీవోడబ్ల్యూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ ప్రాంతంలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ పట్టణ అధ్యక్షురాలు నాగమణి మాట్లాడారు. కేంద్రం మధ్య తరగతి ప్రజలపై భారం మోపిందని పేర్కొన్నారు. నేతలు బిపాషా బేగం, పార్వతి, రుక్మాక్క, తులసమ్మ, అంజవ్వ, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల ఆందోళన



ధర్నా చేస్తున్న గౌడ సంఘం, గీత పనివారల సంఘం సభ్యులు



తాళ్లరాంపూర్‌లో సమావేశమైన గీత కార్మిక సంఘం నాయకులు

రుద్రూర్: కోటగిరి తహసీల్ కార్యాలయం వద్ద బుధవారం రాష్ట్ర గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో గీత కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ.. ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్‌లో గౌడ కులస్తులపై గ్రామాభివృద్ధి కమిటీ(వీడీసీ) చేస్తున్న దౌర్జన్యాలకు నిరసనగా ధర్నా నిర్వహించామన్నారు. కులవృత్తిని నమ్ముకుని 15 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని, వీడీసీకి డబ్బులు ఇస్తేనే కల్లు అమ్మాలని హుకుం జారీ చేస్తూ గీత కార్మికులను ఇబ్బందులు గురి చేస్తున్నారని వాపోయారు. శ్రీరామ నవమి రోజు గౌడ కులానికి చెందిన మహిళలు మందిరానికి వెళ్తే లోపలికి రానివ్వకుండా పంపించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీడీసీపై చర్యలు తీసుకోవాలని కోరారు. గౌడ సంఘం సభ్యులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

తాళ్లరాంపూర్ సందర్శన

మోర్తాడ్: ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌లో గౌడ సంఘం సభ్యులను రాష్ట్ర కల్లు గీతా కార్మిక సంఘం నాయకులు బుధవారం పరామర్శించారు. వీడీసీ కొన్ని రోజుల నుంచి గౌడ సంఘం సభ్యులను వేధింపులకు గురి చేస్తుండటంతో తాము సంఘం సభ్యులకు అండగా ఉన్నామని ధీమా కల్పించారు. నాయకులు పెద్ది వెంకట్రాంలు, రమేష్‌గౌడ్, కొయెడి నర్సింహులు, శ్రీరాంశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ‘బడిబాట’..

బాల్కొండ: ముప్కాల్ మండలం కొత్తపల్లి, మెండోరా మండలం బుస్సాపూర్, చాకిర్యాల్ గ్రామాల్లో బుధవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. పిల్లలను సర్కార్ బడిలోనే చదివించాలని కోరారు. మహిళ సంఘాల సభ్యులు, వీడీసీ సభ్యులతో కలిసి ప్రభుత్వ పాఠశాలల గురించి వివరించారు.



కొత్తపల్లిలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



యోగేశ్వర కాలనీ సమీపంలో హైవే పక్కన వేసిన చెత్త

పారిశుధ్యం.. అధ్వానం



ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో చెత్త కుప్ప

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని చాలా ప్రాంతాల్లో చెత్త డబ్బాలు లేకపోవడం, సమయానికి చెత్త తొలిగించకపోవడంతో వీధులు చెత్తకుప్పలుగా మారాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలు కేవలం పోస్టర్లు, బ్యానర్లు, ప్రచార వాహనాల వరకే పరిమితమయ్యాయి. పట్టణంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు చెత్తకుప్పలతో దర్శనమిస్తున్నాయి. ఇంటింటి చెత్త సేకరణ పథకం పేరుకు మాత్రమే ఉంది. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో, హుస్నాబాద్ కాలనీ, యోగేశ్వర కాలనీతో పాటు పలు కాలనీల్లో చెత్త నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పుర ప్రజలు కోరుతున్నారు.

సినిమాలు

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 వృషభ-10.30, ఎల్‌వైఎఫ్-1.40, 28సీ-7.55, కోర్ట్-4.45, 10.25
స్క్రీన్-2 సికిందర్ (హిందీ) - 10.00, 1.00, 7.10, 10.10, రాబిన్‌హుడ్-4.00
స్క్రీన్-3 మ్యాడ్ స్క్వేర్-11.20, 2.05, 4.50, 7.35, 10.20
స్క్రీన్-4 కోర్ట్-10.10, రాబిన్‌హుడ్-1.15, 10.20 శారీ-4.25, ఆదిత్య369-7.15

మాంసం ధరలు(రూ..)

చికెన్ ధరలు (కిలోకు)		డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,800	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	83,805		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వేల్పూర్: పడగల్ గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రారంభించారు. వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొట్టాల చిన్నారెడ్డి, డైరెక్టర్లు బొంబాయి గంగాధర్, గౌరాయి నరేందర్, నాయకులు పడగల్ సురేష్, నల్లరాజు, ఆర్మూర్ గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం..



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సొసైటీ చైర్మన్ తంబూరు శ్రీనివాస్ ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ సాయి బాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్, కాంగ్రెస్ పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, డైరెక్టర్లు కళ్లెం సాయిరెడ్డి, ప్రమోద్, బార్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో బుధవారం ఎన్ఎస్‌యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బాశెట్టి శశి కుమార్ ఎన్ఎస్‌యూఐ జెండాను ఆవిష్కరించారు. ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ విట్టం జీవన్, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, నాయకులు ప్రమోద్, ఫయాజ్, కళ్లెం మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రథయాత్ర కరపత్రాల ఆవిష్కరణ



మాక్లూర్: డీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల పాదయాత్ర కరపత్రాలను బుధవారం ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో మండల నాయకులు మాక్లూర్‌లో ఆవిష్కరించారు. ఈ నెల 14 జరిగే అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని అదే రోజు నుంచి లక్ష కిలోమీటర్ల మా భూమి పాదయాత్రకు శ్రీకారం చుడతారని రమేష్ ఈ సందర్భంగా తెలిపారు.